## ప్రార్థనా మందిరాలు ఆధ్యాత్మికతను పెంపొందిస్తాయి..

సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా



సెంటర్ స్ప్రెడ్

www.prajapaksham.in
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
సోమవారం | 18 | మే | 2026
పేజీలు : 6

# నిబద్ధత చాలు 'అదనం' అవసరం లేదు




### -నిర్వీర్యమవుతున్న ప్రభుత్వ విద్య
### -తల్లిదండ్రుల్లో ప్రైవేటుపై మోజు
### -ఫలితం ఇవ్వని బడిబాట



**ప్రజాపక్షం/ఖమ్మం :** ప్రభుత్వ విద్య పరిస్థితి నానాటికి తీసి కట్టు నానం బొట్టు అన్న సామెతలా తయారైంది. ప్రైవేటు విద్యా సంస్థలు దిన దిన ప్రవర్ధమానమవుతుంటే ప్రభుత్వ బడులు ఒక్కొక్కటిగా మూతపడుతున్నాయి. శిక్షణ పొందిన ప్రభుత్వ ఉపాధ్యాయుల కంటే అర్హత లేని ఉపాధ్యాయుల బోధనే బాగుందన్న భావన తల్లిదండ్రుల్లో నెలకొనటంతో ప్రభుత్వ విద్య ఈ పరిస్థితికి కారణమవుతుంది. దీనికి తోడు కొందరు ఉపాధ్యాయుల ప్రవర్తన కూడా కారణం. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వ విద్యను బలోపేతం చేసే లక్ష్యంలో భాగంగా ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది. ఇందులో భాగంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రతి రోజు అదనంగా ఒక గంట పనిచేయాలని మిగతా 2లో..

## హామీల అమలుకు
# పోరాట కార్యాచరణ




### -గ్రామస్థాయి నుంచి సంఘ నిర్మాణం
### -ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా నీరజ, లతాదేవి

**ప్రజాపక్షం/ ఖమ్మం :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు ఇచ్చిన హామీల అమలు కోసం పోరాట కార్యాచరణ రూపొందించుకోవడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ అనుబంధం) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బత్తినేని నీరజ, ఏపూరి లతాదేవిలు తెలిపారు. గ్రామస్థాయి నుంచి దశల వారీగా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వారు తెలిపారు. వైరాలో జరిగిన మహిళా సమాఖ్య 22వ మహాసభ నిర్ణయాలు, తీర్మానాలను నూతన కమిటీ ఎన్నిక వివరాలను ఆదివారం ఖమ్మం గిరిప్రసాద్ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో వెల్లడించారు. మహాసభకు 20 మండలాలు, ఐదు మున్సిపాలిటీలు, కార్పోరేషన్‌కు ప్రాతినిథ్యం వహిస్తూ 500 మంది ప్రతినిధులు హాజరైనట్లు నీరజ, లతాదేవిలు తెలిపారు. మహిళలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించడం జరిగిందని సమస్యలకు సంబంధించి 14 తీర్మానాలను ఆమోదించడం జరిగిందని వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా మహిళలకు పలు హామీలు ఇచ్చిందని కేవలం ఉచిత బస్సు మినహా మిగిలిన ఏ హామీని నెరవేర్చలేదని నీరజ, లతాదేవిలు తెలిపారు. మిగతా 2లో..

## సింగరేణి యాజమాన్యం వాస్తవ లాభాలను ప్రకటించాలి

- జెన్కో నుండి రావాల్సిన రూ.53 వేల కోట్ల బకాయిలు చెల్లించాలి
- మిర్యాల రంగయ్య

6లో..




# రక్తపోటు..అదుపులో పెట్టు..!



### -ప్రాణాంతక సమస్యలకు దారితీసే సైలెంట్ కిల్లర్
### -అప్రమత్తతో ఆరోగ్యంగా జీవించవచ్చు
### -సీనియర్ ఫిజిషియన్ డాక్టర్ శ్యామ్‌కుమార్ కొట్నీ

సెంటర్‌స్ప్రెడ్

# నిబద్ధత చాలు 'అదనం' అవసరం లేదు

(మొదటిపేజీ తరువాయి)

ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో అదనపు పని గంటపై విస్తృత చర్చ జరుగుతుంది. అదనంగా ఒక గంట పని చేయాల్సిన అవసరం లేదని ప్రస్తుత పాఠశాల సమయంలో చిత్తశుద్ధితో పనిచేస్తే చాలన్న భావన వ్యక్తమవుతుంది. ముందుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి. ప్రస్తుతం చేపట్టిన బడిబాట కార్యక్రమం మొక్కుబడి కార్యక్రమంగా మారింది. ప్రభుత్వ నిబంధనల కారణంగా కార్యక్రమం చేయాల్సి ఉంది కాబట్టి చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ముఖ్యంగా ప్రాథమిక పాఠశాలల్లో ఒకరిద్దరితో మొదలై 10 నుంచి 20కు మించటం లేదు. ఉన్నత పాఠశాలలో 100 మంది విద్యార్థులుంటే చాలా గొప్ప విషయంగా చెప్పుకోవాల్సిన పరిస్థితి. దాపురించింది. ముందుగా ప్రభుత్వ విధానాలు, ఉపాధ్యాయుల వైఖరి ఈ దుస్థితికి కారణంగా చెప్పుకోవచ్చు. ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసేవిధంగా ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలలకు అనుమతులు ఇవ్వడం, ఫీజులపై నియంత్రణ లేకుండా ఇష్టానుసారంగా వ్యవహరించేందుకు వెసులుబాటు ఇవ్వడం, విద్య పేరుతో జరుగుతున్న వ్యాపారాన్ని నియంత్రించలేక పోవడం ఈ పరిస్థితికి కారణమైంది. ముందుగా ప్రభుత్వ విద్య పట్ల ప్రభుత్వ వైఖరి మారాలి. పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడంతో పాటు పూర్తి స్థాయి సిబ్బందిని నియమించాలి.ప్రైవేటుకు దీటుగా సౌకర్యాలను కల్పించాలి. ఇక బోధనా సిబ్బంది విషయానికి వస్తే ఉపాధ్యాయులు గ్రామాల్లోకి వెళ్లి మీ పిల్లలను మా బడికి పంపండి అంటే తల్లిదండ్రులు వీరి వైపు చూసే పరిస్థితి లేదు. కొన్ని గ్రామాల్లో మీ పిల్లలు ప్రైవేటు విద్యా సంస్థల్లో చదివి ఉన్నత స్థాయికి చేరాలి మా పిల్లలు మాత్రం ప్రభుత్వ పాఠశాలల్లో చదవాలా అని ప్రశ్నిస్తున్నారు. గ్రామంలో బడి వయస్సు పిల్లలు వందల సంఖ్యలో ఉంటే ప్రభుత్వ పాఠశాలల్లో ఇద్దరు లేదా ముగ్గురు ఉంటున్నారు. కొన్ని చోట్ల ఇద్దరు ఉపాధ్యాయులు ఉంటే నలుగురు విద్యార్థులు ఉన్న పాఠశాలలు రాష్ట్ర వ్యాప్తంగా చాలా ఉన్నాయి. ఉపాధ్యాయులు తమ నిర్లక్ష్యం కారణంగా భవిష్యత్తు తరానికి ప్రభుత్వ విద్యను దూరం చేస్తున్నారన్నది వాస్తవం. తమ జీతం తమకు వస్తుంది తమ పిల్లలు బాగున్నారు బడి ఉన్నా లేకున్నా మనకు నష్టమేమిటన్న భావన కొద్ది మంది ఉపాధ్యాయుల్లో ఉంది. ప్రభుత్వ విద్యను బలోపేతం చేసే విషయంలో ఉపాధ్యాయుల హక్కుల కోసం పోరాడే ఉపాధ్యాయ సంఘాలు బాధ్యతల పట్ల కూడా స్పందించాల్సిన అవసరం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం అదనంగా ఓ గంట పని చేయాలని ప్రభుత్వ ఉపాధ్యాయులకు సూచిస్తుంది. అదనం అవసరం లేదు. బాధ్యతగా వ్యవహరిస్తే చాలు అన్న భావన ప్రజల్లో ఉంది. సక్రమంగా బడికి రాకపోవడం, వచ్చిన రియల్ ఎస్టేట్ వ్యాపారాల ముచ్చట్లు, తరగతి గదుల్లో ఫోన్ ద్వారా వ్యాపారాలు, ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పని చేస్తూనే ప్రైవేటు విద్యా సంస్థలను నడపడం లేదా వాటిలో పనిచేయడం వంటి వాటిని ప్రభుత్వం ఖచ్చితంగా నిరోధించాలి. ఇటువంటి వాటి కారణంగానే ప్రభుత్వ విద్య పట్ల ప్రజల్లో సానుకూల ధోరణి లేకుండాపోతుంది. బిల్లు, బెల్లు ఉపాధ్యాయుల సంగతి కూడా ప్రభుత్వం తేల్చాల్సి ఉంది. ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చదివేలా ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటే 90 శాతం ప్రభుత్వ విద్యను పరిరక్షించినట్లే. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రభుత్వ పాఠశాలలను మూసివేస్తున్నారు.

ఒక ఖమ్మం జిల్లాలోనే ఇప్పటికీ 58 ప్రభుత్వ పాఠశాలలు వివిధ కారణాలతో మూతపడ్డాయి. విద్యార్థులు ఉన్నచోట ఉపాధ్యాయులు లేకపోవడం, ఉపాధ్యాయులు ఉన్న చోట విద్యార్థులు లేకపోవడం ఈ రెండు ఉన్న చోట తరగతి గదులు, ఇతర మౌలిక వసతులు లేకపోవడం కూడా ప్రభుత్వ విద్య నిర్వీర్యానికి కారణమవుతుంది. ఇక అన్నింటికి మించి రాష్ట్ర వ్యాప్తంగా మూడొంతుల మండలాలకు మండల విద్యాశాఖాధికారులు లేరు. చాలా చోట్ల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులనే మండల విద్యా శాఖాధికారులుగా నియమిస్తున్నారు. దీని వల్ల అటు ఉన్నత పాఠశాలల్లోనూ ఇటు మండల విద్యా శాఖాధికారిగా పని చేయలేకపోతున్నారు. ముం దుగా పూర్తి స్థాయిలో మండల విద్యాశాఖాధికారులను నియమించి నిరంతర పర్యవేక్షణ చేస్తే అదనపు గంటతో పని లేకుండానే ప్రభుత్వ విద్యను పరిరక్షించవచ్చు. పాఠశాల సమయాల్లో సరిగ్గా బోధన చేయని ఉపాధ్యాయులు అదనంగా మరో గంట ఉండడం వల్ల ఉపయోగం లేదని వారు పనిచేసేవిధంగా తగు చర్యలు తీసుకుని ఉపాధ్యాయులు నిబద్ధతతో వ్యవహరిస్తే చాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# హామీల అమలుకు పోరాట కార్యాచరణ

(మొదటిపేజీ తరువాయి)

తులం బంగారం, మహిళలకు రూ. 2,500 ప్రతి నెల ఖాతాల్లో జమ చేయడం, విద్యార్థులకు స్కూటీలు పంపిణీ తదితర పథకాలను వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో ఆందోళన బాట పట్టక తప్పదని వారు హెచ్చరించారు. కేంద్రం గ్యాస్, పెట్రో ధరలను పెంచడంతో పేద, మధ్యతరగతి ప్రజలకు పెనుభారంగా మారిందని పెంచిన ధరలను తక్షణమే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు.

### నూతన కమిటీ ఎన్నిక...

మహిళా సమాఖ్య 22వ మహాసభలో 72 మందితో జిల్లా కౌన్సిల్‌ను, 22 మందితో కార్యనిర్వాహక వర్గాన్ని ఎన్నుకున్నట్లు నీరజ, లతాదేవి లు తెలిపారు. అధ్యక్షురాలిగా బత్తినేని నీరజ, కార్య నిర్వాహక అధ్యక్షురాలిగా సిహెచ్ సీతామహాలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా ఏపూరి లతాదేవి, ఉపాధ్యక్షులుగా నల్లమోతు శైలజ, సుశీల, జమ్ముల లక్ష్మి, పుచ్చకాయల శ్రీదేవి, ఓరుగంటి ప్రమీల, కూచిపూడి ఉమ, ఖాజాబీ, నాగటి తిరుపతమ్మ, మచ్చా పద్మ, కొమ్మినేని సుజాత, కోరం కాటమ్మ లు ఎన్నికయ్యారు. ఆర్గనైజింగ్ కార్యదర్శిగా దండి శ్రీజ లోకేష్, కార్యదర్శులుగా మందడపు రాణి, కర్నాటి నళిని, అనంతుల శారద, గునగంటి సరోజిని, మెళ్లచెరువు లలిత, పావులూరి శ్రీలత, యంగల కృష్ణవేణి, ఎస్‌కె



బేగం లు ఎన్నిక కాగా కోశాధికారిగా రంజాన్‌బీ ఎన్నికైనట్లు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో మహిళా సమాఖ్య సీనియర్ నాయకురాలు పోటు కళావతి, నాయకులు సిహెచ్ సీతామహాలక్ష్మి, దండి శ్రీజ లోకేష్, మహిళా సమాఖ్య నిర్మాణ బాధ్యులు దొండపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు. మహాసభకు అన్నివిధాలా సహకరించిన సిపిఐ వైరా మండల కార్యదర్శి యామాల గోపాలరావు ఇతర పార్టీ నాయకులకు మహాసభ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

# కాషాయమయమైన సత్తుపల్లి

-వేల బైక్‌లతో భారీ శోభాయాత్ర
-జై శ్రీరామ్ నినాదాలతో మారుమోగిన పట్టణం
-వేలాదిగా పాల్గొన్న హిందూ బంధువులు





ప్రజాపక్షం/సత్తుపల్లి: హిందూ సమ్మేళనంతో సత్తుపల్లి పట్టణం భక్తి పారవశ్యంలో మునిగిపోయింది. వేలాదిగా తరలివచ్చిన హిందూ బంధువులతో పట్టణ వీధులు జనసంద్రమయ్యాయి. "జై శ్రీరామ్... జై జై శ్రీరామ్" నినాదాలతో సత్తుపల్లి మారుమోగిపోయింది. వేలాది బైక్‌లతో నిర్వహించిన భారీ శోభాయాత్ర ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కాషాయ జెండాలు, శ్రీరాముడి చిత్రపటాలతో యువత భారీగా పాల్గొని పట్టణమంతా ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు. డీజేలు, భజనలు, నినాదాల మధ్య సాగిన ర్యాలీ పట్టణ ప్రధాన వీధుల గుండా అంగరంగ వైభవంగా కొనసాగింది. మహిళలు, యువకులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని హిందూ ఐక్యతను చాటిచెప్పారు. అడుగడుగునా హిందూ సంఘాలు స్వాగతం పలుకగా, శోభాయాత్రను చూసేందుకు ప్రజలు రోడ్ల వెంట భారీగా తరలివచ్చారు. పోలీస్ బందోబస్త్ మధ్య ప్రశాంతంగా కొనసాగిన ఈ హిందూ సమ్మేళనం సత్తుపల్లిలో ఉత్సాహాన్ని నింపింది.

# జ్ఞాన తెలంగాణ లక్ష్యంగా విద్యా వారోత్సవాలు



ప్రజాపక్షం/ ఖమ్మం : జ్ఞాన తెలంగాణ లక్ష్యంగా ఈనెల 11 నుంచి 17 వరకు విద్యా వారోత్సవాలను నిర్వహించినట్లు ఎస్ఆర్అండ్‌బిజిఎన్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డా॥ మహ్మద్ జాకీరుల్లా తెలిపారు. విద్యా వారోత్సవాల ముగింపు సందర్భంగా ఆదివారం క్రీడా సాంస్కృతికోత్సవంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా సంవత్సరానికి ఈ వారోత్సవాలు అన్ని విధాలా తోడ్పాడతాయని అధ్యాపకులకు, విద్యార్థులకు ప్రేరణగా నిలిచాయన్నారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలో వివిధ క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సాంస్కృతికోత్సవంలో విద్యార్థులు వివిధ కళా రూపాలను ప్రదర్శించి స్ఫూర్తివంతమైన గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ ఎఎల్ఎన్ శాస్త్రి, డా॥ సిహెచ్ శ్రీనివాస్, ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొ॥ బి. వెంకన్న, ఐక్యు కో ఆర్డినేటర్ సునంద, కల్చరల్ కో ఆర్డినేటర్ కవిత, ప్రోగ్రాం ఆఫీసర్ పిచ్చయ్య, ధర్మయ్య, ఓంకార్, వివిధ విభాగాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఏది నిజమైన జ్ఞానమో తెలుసుకోండి



ప్రజాపక్షం/ ఖమ్మం : ఏది నిజమైన జ్ఞానమో తెలుసుకుని మానవ జీవితాన్ని సార్థకత చేసుకోవాలని త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఖమ్మం కమిటీ అధ్యక్షులు సత్యం తెలిపారు. ఆధ్యాత్మిక మార్గంలో నిత్య, సత్య, అసత్య, విచక్షణ కలిగి నిజమైన జ్ఞానాన్ని తెలుసుకున్నప్పుడో ఏది ధర్మమో ఏది అధర్మమో, సత్యమో అసత్యమో తెలుస్తుందన్నారు. త్రైత భగవద్గీత ప్రచారాన్ని ఆదివారం ఖమ్మం పట్టణంలో వివిధ ప్రాంతాల్లో నిర్వహించారు.

# రెడ్‌గార్డ్ వెంకన్నకు సిపిఐ నేతల నివాళి



ప్రజాపక్షం/ ఖమ్మం : సిపిఐ కార్యాలయంలో గతంలో రెడ్‌గార్డ్‌గా పనిచేసిన తగరం వెంకన్న (60)అనారోగ్యంతో ఆదివారం మృతిచెందాడు. మహబూబాబాద్ జిల్లా సీరోలు గ్రామంలో మరణించగా సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్ తదితరులు సీరోలు వెళ్లి వెంకన్న మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ కార్యాలయం గిరిప్రసాద్ భవన్ రెడ్‌గార్డ్‌గా వెంకన్న అత్యుత్తమ సేవలు అందించారని వారు తెలిపారు. కుటుంబ సభ్యులకు సంతాప సానుభూతి తెలియజేశారు.

# హేమలతకు సిపిఐ నేతల నివాళి



ప్రజాపక్షం/ ఖమ్మం రూరల్ : సిపిఐ సీనియర్ సభ్యురాలు సిద్దినేని హేమలతకు సిపిఐ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సిద్దినేని కర్ణకుమార్ మాతృమూర్తి హేమలత ఇటీవల మరణించగా సంస్మరణ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. హేమలత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు మాట్లాడుతూ హేమలత ఆది నుంచి కమ్యూనిస్టు పార్టీ సభ్యురాలిగా సేవలు అందించిందని ఆయన తెలిపారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, ఏపూరి లతాదేవి, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, పోటు కళావతి, కర్నాటి భానుప్రసాద్, తాటి వెంకటేశ్వరరావు, రావి శివరామకృష్ణ, పుచ్చకాయల కమలాకర్, దొండపాటి రమేష్, సిహెచ్ సీతామహాలక్ష్మి, వివిధ ప్రజా సంఘాల నాయకులు బాలరాజు, పగిళ్ల వీరభద్రం, నిర్మల, పుచ్చకాయల సుధాకర్, బాబు తదితరులు పాల్గొన్నారు.

# పోరాటాలతోనే ఆర్టిసిలో యూనియన్ల పునరుద్ధరణ

-రాష్ట్ర డిప్యూటీ కార్యదర్శి పాటి అప్పారావు




ప్రజాపక్షం/ఖమ్మం : పోరాటాలతోనే తెలంగాణ ఆర్టిసిలో యూనియన్ల పునరుద్ధరణ సాధ్యపడిందని ఆర్టిసి ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి పాటి అప్పారావు తెలిపారు. జెఏసి ఆధ్వర్యంలో సమ్మె చేయడం వల్ల పలు డిమాండ్లను సాధించుకోవడం జరిగిందన్నారు. ఆరు సంఘాలతో కూడిన జేఏసి ఏప్రిల్ 22 నుంచి 24 వరకు సమ్మె చేయడం ద్వారా యూనియన్ల పునరుద్ధరణ హక్కుతో పాటు 32 డిమాండ్లను నెరవేర్చుకోబోతున్నామని అప్పారావు తెలిపారు. ఖమ్మం డిపోలో టిఎంయు, ఇతర సంఘాల నుండి ఎంప్లాయీస్ యూనియన్‌లో చేరిన వారిని సాదరంగా ఆహ్వానిస్తూ ఆదివారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ ఆర్టిసిలో హక్కుల సాధన ఎంప్లాయీస్ యూనియన్‌తోనే సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. కార్మికులందరూ ఎంప్లాయీస్ యూనియన్‌ను బలపర్చాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం రీజియన్ అధ్యక్షులు బిఎస్ రెడ్డి, నాయకులు రామకృష్ణ, సునీల్, జగన్నాథం, బుచ్చిబాబు, బివి, డిఎన్‌రావు, రమేష్ బాబు, రాజు, మూర్తి, రుషి, భాస్కర్, రమేష్, నర్సింహారావు, సలీం, రజాక్ పాల్గొన్నారు.

# ఎప్‌సెట్ ఫలితాల్లో న్యూవిజన్‌కు అగ్రశ్రేణి ఫలితాలు



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** తెలంగాణ రాష్ట్ర స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఎప్‌సెట్ 2026 పోటీ పరీక్షల్లో ఖమ్మం నగరంలోని న్యూవిజన్ జూనియర్ కళాశాల అత్యుత్తమ ర్యాంకులతో ప్రభంజనం సృష్టించి అగ్రశ్రేణి ఫలితాలు సాధించినట్లు కళాశాల ఛైర్మన్ సిహెచ్‌జికె ప్రసాద్ తెలిపారు. రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ర్యాంకు 54, 84, 95, 100 వంటి ర్యాంకులు సాధించినట్లు ఆయన తెలిపారు. ఇంజనీరింగ్ అండ్ అగ్రికల్చర్ విభాగంలో పోట్ల జీవన్ 54వ ర్యాంకు, మారెమళ్ల లోకేష్ 84, ధర్మసోత్ తనుష్ నాయక్ 95, కురవటి అరోణ్ నిహాల్ రాయ్ 100, గుణశేషు 168, రాయపూడి సాత్విక్ కుమార్ 201, వేమూరి రుషికార్తీక్ 249, కొమ్మినేని మౌక్తిక 304, తాళ్లూరి రేవంత్‌కుమార్ 328, ఏపూరి నిహంత్ 361, గుగులోత్ రితిక 418, బోళ్ల నాగసాయి జశ్వంత్ రామ్ 434, సత్యాల సిరి సంధ్యన 452, బయ్యారపు రేవంత్ ప్రసాద్ 484, షేక్ అజీమ్ 522, సయ్యద్ అఫ్రీన్ సుల్తాన్ 576, కనకమేడల రిత్విక్ చౌదరి 657, తుమూ నాగేందర్ 788, ఉప్పునూరి మన్వితరెడ్డి 881, ఉసికల జితేందర్ 889, బానోత్ శ్రీకరణ్ 932 లు ర్యాంకులు సాధించినట్లు ప్రసాద్ తెలిపారు. ఇంజనీరింగ్, అగ్రికల్చర్ విభాగం నుండి 416 మంది పరీక్షకు హాజరు కాగా వారిలో 100 లోపు నలుగురు, 500 లోపు 14 మంది, 1000 లోపు 21 మంది, ఐదువేల లోపు 82 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. రాబోయే నీట్, అడ్వాన్స్ ఫలితాల్లో కూడా తమ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తారన్నారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను, సహకరించిన తల్లిదండ్రులకు ఛైర్మన్ సిహెచ్‌జికె ప్రసాద్, అకాడమిక్ డైరెక్టర్ సిహెచ్ కార్తీక్, డైరెక్టర్ సిహెచ్ గోపీచంద్, కళాశాల డీన్ శ్రీధర్, ప్రిన్సిపాల్, అధ్యాపకులు తదితరులు అభినందించారు.

# ఎప్‌సెట్ ఫలితాల్లో హార్వెస్ట్‌కు అత్యుత్తమ ర్యాంకులు



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాల్లో హార్వెస్ట్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి ఉత్తమ ర్యాంకులు సాధించినట్లు హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యా సంస్థల యాజమాన్యం తెలిపింది. ఆదివారం ప్రకటించిన ఎప్‌సెట్ ఫలితాల్లో తమ కళాశాలకు చెందిన చామర్తి క్రిష్ణమాధుర్ 152, ఎం. సాయిచరణ్ 554, చామర్తి క్రిష్ణ మనోజ్ఞ 776, బి. స్ఫూర్తి 1098, కె. లోకేష్ 1256, సిహెచ్ దుర్గా ప్రసాద్ 1575, పి. అన్విదారెడ్డి 1786, వి. జగత్ 1920, టి. వివేక్ నంద్ 2163, టి. గోవర్ష 2753, కె. సాయిభార్గవి 2870 ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. తమ కళాశాల నుంచి ఇంజనీరింగ్ పరీక్షకు 275 మంది విద్యార్థులు పరీక్ష రాయగా ఎంపిసి విభాగంలో 5000లోపు 15 మంది, 10,000 లోపు 33 మంది, 20,000లోపు 69 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించారన్నారు. వివిధ కేటగిరీలలో 30,000 లోపు ర్యాంకులు 93 మంది సాధించారని వారు టాప్ కళాశాలలో సీట్లు సాధించే అవకాశం ఉందన్నారు. 95 శాతం మంది విద్యార్థులు అర్హత సాధించారన్నారు. బైపిసి విభాగంలో కె. పూజిత 986, బి. శ్రీహర్షిణి 3206, వి. సత్యదీప్‌రెడ్డి 3493, సిమ్రాన్ కౌసైన్ 3970 ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ టి. రవిమారుత్, ప్రిన్సిపాల్ ఆర్. పార్వతి రెడ్డి, అధ్యాపక బృందం తదితరులు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని వారు ఆకాంక్షించారు.

# ఎప్‌సెట్ ఫలితాల్లో రెజొనెన్స్ జయకేతనం



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాల్లో ఖమ్మం నగరంలోని రెజొనెన్స్ కళాశాల అత్యుత్తమ ర్యాంకులు సాధించి జయకేతనం ఎగుర వేసింది. ఆదివారం ప్రకటించిన ఫలితాల్లో ఇంజనీరింగ్ విభాగంలో ఎల్. రామ్మోన్‌రెడ్డి 591, ఎండి నిఖత్ పర్వీన్ 868, కె. సంతోష్ 1772, ఎం. హరిక 2387, ఎం. మోక్షిత 3349, ఎస్. లిఖిత 4286. జి. భరత్ చంద్ర 5,470, ఎం. మన్వితా శ్రీ 5871, డి. సంయుత 6723 ర్యాంకులు సాధించారు. అగ్రికల్చర్ విభాగంలో కె. సింధు 673, ఎ. పద్మ వచన్ 1979, కె. హరికరెడ్డి 2121, విష్ణు 3295, కె.నవ్య 4971, శ్రీలహరి 6987, సిహెచ్ ధన్యత 9002, షేక్ రంషా రుహి 9136 ర్యాంకులు సాధించినట్లు డైరెక్టర్లు ఆర్‌వి నాగేంద్రకుమార్, కె. శ్రీధర్‌రావు లు తెలిపారు. ఉత్తమ ఫలితాల సాధనకు పటిష్ట ప్రణాళిక, అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం, బోధన అనుభవం కలిగిన మేనేజ్‌మెంట్ ఈ విజయానికి కారణమన్నారు. సాధారణ విద్యార్థులతో అత్యుత్తమ ఫలితాలు సాధించామన్నారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను డైరెక్టర్లు ఆర్‌వి నాగేంద్రకుమార్, కె. శ్రీధర్‌రావు అభినందించారు. సహకరించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ సతీష్, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

# ఎప్‌సెట్‌లో స్టెమ్‌స్పార్క్ అత్యుత్తమ ఫలితాలు




**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాల్లో మొదటి బ్యాచ్‌తోనే ఖమ్మం నగరం శ్రీనగర్ కాలనీలో గల స్టెమ్‌స్పార్క్ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి ప్రభంజనం సృష్టించినట్లు కళాశాల డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు తెలిపారు. ఆదివారం ప్రకటించిన ఫలితాల్లో మొదటి బ్యాచ్‌తోనే తమ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో సిహెచ్ వెంకట సాయి పవన్ 1013, ఎం. నాగస్మిత 3604, కె. శ్రీకర్ 5478, సిహెచ్ గాయత్రి 9529, సిహెచ్ హిమజ 10914, బి. వెంకటమోహన్ తారక్ 11747, ఎం. అస్మిత మహి 12289, బి. బ్రాహ్మణి 14884, ఎ. హర్షిత 15140, ఎం. తరుణ్ సాయి 16181, బి. చరణ్మ 16500, టి. షణ్ముక ప్రియ 17650, వై. దిలీష్‌రెడ్డి 19904 ర్యాంకులు సాధించారన్నారు. 13 మంది విద్యార్థులు 20,000 లోపు ర్యాంకులు సాధించారని, 57 మంది విద్యార్థులు ఎప్‌సెట్‌కు అర్హత సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ అతి తక్కువ విద్యార్థులతో మొదటి బ్యాచ్‌తోనే రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షల్లో అద్భుత ఫలితాలు సాధించి ప్రభంజనం సృష్టించినట్లు తెలిపారు. పోటీ పరీక్షల్లో విజయమే లక్ష్యంగా కళాశాలను స్థాపించినట్లు సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధించామన్నారు. ఎప్‌సెట్ ఫలితాలతో పాటు నీట్, ఐఐటి సీట్ల సాధనే లక్ష్యంగా శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎప్‌సెట్ ఫలితాల్లో కృష్ణవేణి ప్రభంజనం



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాల్లో కృష్ణవేణి కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించి ప్రభంజనం సృష్టించారని కళాశాల డైరెక్టర్లు గొల్లపూడి జగదీష్, మాచవరపు కోటేశ్వరరావు, యార్లగడ్డ వెంకటేశ్వరరావు లు తెలిపారు. ఆదివారం ప్రకటించిన ఎప్‌సెట్ ఫలితాల్లో ఇంజనీరింగ్, అగ్రికల్చర్ విభాగంలో రాష్ట్ర స్థాయిలో ఎ.శిశిర్ సాయి 39వ ర్యాంకు, వివిఎస్ లక్ష్మి 77, ఎస్. గిరీశ్వర్‌రెడ్డి 213, జెఎల్‌ఎస్ మైత్రేయి 330, ఈ. హర్షిత్ 364, ఎ. మోక్షిత సాయి 464, జె. చరణ్ తేజ్ 549, ఎం. సాయి సాత్విక 604, ఆర్. మేదిని 1165, జి. ప్రహర్ష 1431, కె. భరత్ కుమార్ 1508, టి. కావేరి 1547, ఎం. జశ్వంత్ సాయి 1560, ఎస్‌డి సామ్య సమర్ 1595, పి. హర్షవర్ధన్ 1631, పి. జశ్వంత్ కుమార్ 1740, ఎం. వెంకటేశ్వర్లు 1896 వంటి అత్యుత్తమ ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను డైరెక్టర్లు గొల్లపూడి జగదీష్, మాచవరపు కోటేశ్వరరావు, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, అకాడమిక్ డీన్ ఏలూరి వంశీకృష్ణ, ఏవో నిరంజన్‌కుమార్ తదితరులు అభినందించారు.

# ఎప్‌సెట్ ఫలితాల్లో శ్రీచైతన్య ప్రభంజనం




**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** తెలంగాణ ఎప్‌సెట్ పరీక్షా ఫలితాల్లో ఖమ్మం శ్రీ చైతన్య విద్యార్థులు ఇంజనీరింగ్, అగ్రికల్చర్ విభాగంలో రాష్ట్ర స్థాయి ర్యాంకులతో ప్రభంజనం సృష్టించారని కళాశాల ఛైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ తెలిపారు. ఆదివారం ప్రకటించిన ఎప్‌సెట్ ఫలితాల్లో తమ కళాశాలకు చెందిన బి. సాయిచరణ్ రాష్ట్ర స్థాయి ఎనిమిదవ ర్యాంకు, ఎల్. అక్షయ్‌గుణ రాష్ట్ర స్థాయి 60వ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. 100లోపు 3 ర్యాంకులు, 500 లోపు 11 ర్యాంకులు, 1000 లోపు 25, 2,000 లోపు 42, 5,000 లోపు 108, 10,000 లోపు 423 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. ఎం. అక్షర 85, ఎం. వర్ష 148, కె. మణిభాస్కర్ 204, ఎస్. శ్రీనిధి 244, పి. హర్షిత 290, కె. హసిని 341, డి. సాయిప్రణవ్ 374, బి. శ్రీనిధి 377, వి. స్నేహిత 482, ఎం. అమన్ శ్రీ సాయి 225, జి. గీతిక 560, ఎన్. మనన్ మహి 578, బి. మోహన్ వెంకట్ 629, వై. అశీష్ 639, ఎన్. భార్గవ్ 677, బి. ప్రణయ్ 715,జి. అనుశ్రీ 743, జే. శ్రీహర్షిణి 790, జి. అన్విత 860, కె. నవదీప్‌రెడ్డి 910, సి. ప్రణయ్ రామ్ 911, ఎండి సిమ్రా 922, ఎన్. వినిల్‌రెడ్డి 972 వంటి ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. మారుతున్న పరీక్షా విధానాలకు అనుగుణంగా విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేందుకు తులనాత్మక విద్యతో పాటు రాష్ట్రంలోనే అత్యుత్తమ అధ్యాపకులతో విద్యా బోధన అందిస్తూ నిరంతరం విద్యార్థులను పర్యవేక్షణతోనే అత్యుత్తమ ర్యాంకులు సాధించగలిగామని ఛైర్మన్ తెలిపారు. డైరెక్టర్ శ్రీవిద్య మాట్లాడుతూ మారుతున్న విధానాలకు అనుగుణంగా విద్యా ప్రణాళికలు తయారు చేసి దానికి అనుగుణంగా అత్యుత్తమ స్థాయి బోధన సిబ్బందితో విద్యార్థులకు విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. జాతీయ స్థాయి ప్రతిష్టాత్మకమైన పోటీ పరీక్షల్లోనూ తమ విద్యార్థులు సునాయాసంగా ర్యాంకులు సాధిస్తున్నారన్నారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఛైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, అకాడమిక్ డైరెక్టర్ బి. సాయిగీతిక, డిజిఎం సిహెచ్ చేతన్ మాథుర్, ఎగ్జిక్యూటీవ్ డీన్ ఎన్ఆర్ఎస్‌డి వర్మ, డీన్ జె. కృష్ణ, ఎజిఎంలు సిహెచ్ బ్రహ్మం, జి. ప్రకాష్, జి. గోపాలకృష్ణ, ప్రిన్సిపాల్స్, అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు.

# ఎన్‌ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా సహాయ కార్యదర్శిగా షేక్ ఖాసింబి ఏకగ్రీవ ఎన్నిక






**ప్రజాపక్షం/సత్తుపల్లి:** భారత జాతీయ మహిళా సమైక్య (ఎన్‌ఎఫ్ఐడబ్ల్యూ) ఖమ్మం జిల్లా 22వ మహాసభలు వైరా పట్టణంలో ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ మహాసభల్లో సత్తుపల్లి పట్టణానికి చెందిన షేక్ ఖాసింబిని జిల్లా సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే జిల్లా కమిటీ సభ్యులుగా షేక్ రహీమున్నీసా, పూచి సీత, మహాదేవ లక్ష్మి , తల్లాడ మండలం పినపాక గ్రామానికి చెందిన తాళ్లూరు లక్ష్మి లను కూడా మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. షేక్ ఖాసింబి, ఇతర సభ్యుల ఎన్నిక పట్ల భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) సత్తుపల్లి పట్టణ, మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. నూతనంగా ఎన్నికైన నాయకత్వం జిల్లాలో మహిళా సమస్యల పరిష్కారానికి, మహిళా చైతన్యానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

## ప్రార్థనా మందిరాలు ఆధ్యాత్మికతను పెంపొందిస్తాయి



**ప్రజాపక్షం/పాల్వంచ :** ప్రార్థనా మందిరాలతో ఆధ్యాత్మిక చింతన, మానసిక ప్రశాంతత నిస్తాయని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే. సాబీర్‌పాషా అన్నారు. దావత్ ట్రస్టు ఆధ్వర్యంలో పాల్వంచ పట్టణ పరిధి 8వ, డివిజన్ శ్రీనివాస బంజారా కాలనీలో చేపట్టిన మజీద్ నిర్మాణానికి కొత్తగూడెం మునిసిపల్ కార్పోరేషన్ మేయర్ మూడ్ గణేష్‌తో కలిసి ఆదివారం శంఖుస్థాపన చేశారు. ఈ సంధర్భంగా సాబీర్‌పాషా మాట్లాడుతూ సమాజంలో శాంతి సౌభ్రాతృత్వాలను పెంపొందించటానికి ప్రతీ ఒక్కరు పాటుపడాలని కోరారు. గంగా జమినా తెహజీబ్ సంస్కృతితో ఐక్యతకు ప్రతీకగా కొత్తగూడెం నియోజక వర్గం నిలుస్తుందని చెప్పారు. పవిత్రమైన ప్రార్థనా మందిరాల నిర్మాణంలో భాగస్వాములవుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమిల్లి సాయిబాబ, వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, డిప్యూటి మేయర్ లలిత కుమారి, కార్పోరేటర్లు వీసంశెట్టి విశ్వేశ్వరరావు, గుర్రం వెంకటేశ్వర్లు, సిపిఐ నాయకులు, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలి



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో చంద్రుగొండ మండల కేంద్రంలో వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఆటోలను తాళ్లతో లాగుతూ కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఈసందర్భంగా సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, జిల్లా నాయకులు ఎస్‌కే ఉమర్ మాట్లాడుతూ ఐదు రాష్ట్రాల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఇప్పటి వరకు పెట్రోల్, డీజిల్ ధరలు పెంచకుండా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించిందని, ఎన్నికలు ముగిసిన వెంటనే ధరల పెంపు చేపట్టిందని విమర్శించారు. ఈ విషయాన్ని ముందుగానే తమ పార్టీ హెచ్చరించిందని పేర్కొన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం పెంచి ధరలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు వరకూటి వెంకటరావు, కుంజ కృష్ణ, సవాల్ల ఆదినారాయణ, మారుతి రాఘవులు, ఆటో యూనియన్ నాయకులు నాగేశ్వరరావు, కిరణ్, జానీ, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## తాండ్ర వెంకటేశ్వరరావుకు పరామర్శ



**ప్రజాపక్షం/ములకలపల్లి:** తాండ్ర వెంకటేశ్వరరావుని పలువురు ప్రముఖులు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ప్రముఖ వ్యాపారవేత్త మెక్కు వెంకటేశ్వర్లు, అనుబోస్ ఇంజనీరింగ కళాశాల అధినేత భరత్, నవ భారత్ పవర్ ప్లాంట్ జీఎం రామారావు కలిసి వెంకటేశ్వరరావును కలిసి ధైర్యం చెప్పారు. అలాగే నరాటి ప్రసాద్, కట్టా వెంకటనారాయణ, చిట్టిబాబు, ఐతా శేషగిరిరావు తదితరులు పాల్గొని ఆయనను పరామర్శించారు. వెంకటేశ్వరరావు త్వరగా కోలుకుని మామూలు జీవితంలోకి రావాలని ఆకాంక్షించారు.

## ప్రజావాణికి సకాలంలో హాజరు కావాలి

**ప్రజాపక్షం/భద్రాచలం :** కలెక్టరేట్‌లో నేడు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి అన్నిశాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని కలెక్టర్ అంకిత్ కోరారు. జిల్లా నలుమూలల నుండి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం విన్నపాలు చేసేందుకు వస్తుంటారని, అధికారులపై ఉన్న నమ్మకంతో వాస్తున్న వారికి న్యాయం చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు. అదే విధంగా భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో,తహశిల్దార్ కార్యాలయంలోప్రజావాణి కార్యక్రమాన్ని కూడా అధికారులు నిర్వహించనున్నారు.

**గిరిజన దర్బార్ :** ప్రతీ సోమవారం మాదిరిగానే నేటి సోమవారం కూడా ఐటిడిఏ సమావేశ మందిరంలో గిరిజన దర్బారును నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఐటిడిఏ పిఓ రాహుల్ ఐటిడిఏ పరిధిలోని మండలాల నుండి వచ్చిన గిరిజనుల అందించే దరఖాస్తులు స్వీకరిస్తారు. అధికారులంతా సమయపాలన పాటించి గిరిజన దర్బారుకు హాజరు కావాలని పిఓ ఆదేశించారు. గిరిజనుల సమస్యల పరిష్కారం కోసం ఐటిడిఏ ఉందని, సుదూర ప్రాంతాల నుండి వ్యయ ప్రయాసలకు ఓర్చి ఇక్కడిదాకా వచ్చిన వినతులు ఇస్తుంటారని, వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.

# కలెక్టర్ సారూ.. మీరైనా దృష్టి సారించండి..!

**-పెరుగుతున్న ఆక్రమణల తొలగింపు గడువు తేదీ**
**-సైడ్ డ్రైన్ ఆక్రమణల తొలగింపుపై అధికారుల అలసత్వం**





**ప్రజాపక్షం/జూలూరుపాడు:** కలెక్టర్ సారూ మీరైనా దృష్టి సారించి సైడ్రైన్ ఆక్రమణలు తొలగింపు చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు. జూలూరుపాడు మండల కేంద్రంలోని వెంగన్నపాలెం పంచాయతీ సిబ్బంది చేస్తున్న మైక్ ప్రచారం డ్రైనేజి ఆక్రమణదారులకు హేళనగా వినపడుతుంది. రోజు రోజుకి డ్రైనేజీ ఆక్రమణల తొలగింపు గడువు తేదీ పెరుగుతుందే తప్ప ఆక్రమణల తొలగింపుకు చర్యలు చేపట్టకపోవడంపై మండల ప్రజల నుండి భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి, పంచాయతీ సిబ్బంది ప్రచారానికే పరిమితం అవుతున్నారు తప్ప సైడ్ డ్రైన్ ఆక్రమణలు తొలగింపుకు చర్యలు చేపట్టడం లేదని పంచాయతీ, ఆర్ అండ్ బి అధికారులపై హేళనలు, అసహనం వ్యక్తం చేస్తున్నారు. తల్లాడ, కొత్తగూడెం ప్రధాన రాష్ట్రీయ రహదారి ఆక్రమణల తొలగింపు కోసం యంత్రాంగం గత కొంతకాలంగా చర్యలకు సిద్ధమైంది. గత ఏడాది కాలంగా ప్రధాన రహదారి పక్కన ఉన్న సైడ్ డ్రైన్ ను కొందరు ఆక్రమించడంతోపాటు రోడ్డుపైనే వ్యాపారాలు వెలిశాయి. మరి కొందరు ఆక్రమణదారులు ఆక్రమించిన స్థలాల్లో పటిష్ట గదుల నిర్మాణాలు చేసి, అద్దెలకిస్తూ అక్రమ ధనార్జనకు పాల్పడుతున్నారు. దీని కారణంగా రోడ్డుపై వాహనాల రాకపోకలకు అంతరాయంతో పాటు ప్రజలకు తీవ్ర అసౌకర్యంగా మారింది. రోడ్డు ఆక్రమణల కారణంగా వాహనాలు ప్రమాదానికి కూడా గురైన సంఘటనలు అనేకం ఉన్నాయి. ప్రధాన రహదారితో పాటు పాపకొల్లు క్రాస్ రోడ్, చంద్రుగొండ క్రాస్ రోడ్, జూలూరుపాడు, వెంగన్నపాలెం గ్రామాల్లోకి వెళ్లే ప్రధాన కూడళ్ళ వద్ద కూడా ఆక్రమణలు ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయంగా మారాయి. మండల కేంద్రం ప్రధాన రహదారి మొత్తం వెంగన్నపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో ఉంటుంది. దీంతో ప్రజల అసౌకర్యాన్ని, ప్రమాదకర పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని గత ఏడాదికాలంగా వెంగన్నపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయం ద్వారా ఆక్రమణదారులకు పలుసార్లు నోటీసులు కూడా ఇచ్చారు. నోటీసులు అందిన 48 గంటల్లోగా రోడ్డు ఆక్రమణలను తొలగించాలని, లేని యెడల శాఖాపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అయినా ఆక్రమణలు ఆగకపోగా ప్రధాన రహదారి ఆక్రమణల పర్వం మరింత కొనసాగడంతో తప్పని పరిస్థితుల్లో గ్రామ పంచాయతీతో పాటు (ఆర్అండ్ బి) రహదారులు మరియు భవనాలశాఖ ఆక్రమణల తొలగింపుకు శాఖాపరమైన చర్యల కోసం దృష్టి సారించింది. ఇందులో భాగంగానే గత వారం రోజుల క్రితం మండలం కేంద్రంలోని ప్రధాన రహదారిపై ఆర్ అండ్ బి రోడ్డు సరిహద్దును గుర్తిస్తూ రెడ్ మార్కింగ్ కూడా ఇచ్చారు. అనంతరం శుక్రవారం వెంగన్నపాలెం గ్రామ పంచాయతీలో మైక్ ప్రచారం కూడా నిర్వహించారు. 27వ తేదీలోగా ప్రధాన రహదారి వెంట సైడ్ డ్రైన్ వరకు ఉన్న ఆక్రమణలను స్వచ్ఛందంగా ఎవరికి వారే తొలగించాలని ఆదేశించారు. లేని యెడల ఆ తర్వాత శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రచారంలో వివరించారు. గడువు గడువు ముగిసిన తొలగింపులు జరగలేదు, మరళా పంచాయతీ సిబ్బంది, మరో వారం రోజులు గడువు పెంచారు 4 వ తారీకు సోమవారానికి గడువు పెంచి ప్రచారం నిర్వహిస్తున్నారు. దీంతో ప్రచారం విన్న ప్రజలు గడువు పెంచడమే తప్ప ఆక్రమణ తొలగింపు పై చర్యలు చేపట్టడం లేదని మైక్ ప్రచారం విన్న మండల కేంద్రంలోని ప్రజలు ప్రచారానికి పరిమితమవు తారు తప్ప తొలగింపులు చేపట్టడంలో విఫలమవుతున్నారని తొలగింపులు చేపట్టకపోవడంపై మండల కేంద్రంలోని ప్రజలనుండి భిన్న స్వరాలు వినబడుతున్నాయి.

### గడువు తేదీ ముగిసినా చర్యలు శూన్యం..

సైడ్ డ్రైన్ అక్రమణల దారులకు పంచాయతీ సిబ్బంది, ఆర్అండ్‌బి సిబ్బంది గత కొంతకాలంగా నోటీసులు ఇచ్చారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మార్కింగ్ చేశారు, స్వచ్ఛందంగా ఆక్రమణలు తొలగించాలని 20 రోజులు ప్రచారం చేశారు. పంచాయతీ సిబ్బంది చేసిన హడావుడి కి అక్రమణలు తొలగినట్టే అని సంతోష పడ్డ ప్రజలకు నిరాశే మిగిలింది. రాజకీయ ఒత్తిడో లేక అధికారులు అలసత్వమో, ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టు అక్రమనణల తొలగింపు పై పట్టింపు లేని పంచాయతీ అధికారులు, ఆర్అండ్బీ అధికారులపై ప్రత్యేక దృష్టి సారించి అక్రణల తొలగింపు చేపట్టాలని జిల్లా కలెక్టర్‌ను ప్రజలు కోరుతున్నారు.

# సందర్భమేదైనా..మందే ముందు..!

**-శుభకార్యాల్లో తప్పనిసరి**
**-బంధువులు వచ్చినా..దోస్తులు కలిసినా తాగుడే తాగుడు**
**-ప్రతి ఏడాది పెరుగుతున్న మద్యం అమ్మకాలు**





**ప్రజాపక్షం/వైరాః** అది శుభకార్యమైనా...అశుభకార్యమైనా..పండుగైనా పబ్బమైనా మద్యం ఉండాల్సిందే. ఇంటికి బంధువులు వచ్చిన, స్నేహితులు వచ్చి వారితో కలిసినా మందు బాటిల్ మూత తీయాల్సిందే. ఆనందమొచ్చినా, సంతోషం కలిగిన , బాధ కలిగిన మందు తాగాల్సిందే సందర్భమేదైనా మందు తాగడం మాత్రం సర్వసాధారణమైంది. మద్యం అమ్మకాలు ప్రతి సంవత్సరం పెరుగుతూనే ఉన్నాయి. కోట్ల విలువైన మద్యం తాగేస్తున్నారు. లెక్కకు రాని మద్యం కూడా ఉంటుంది. ఉన్నత వర్గాల వారు డిఫెన్స్ మద్యం తెప్పించుకుంటారు. అది కూడా ఎక్కువ మొత్తంలోనే ఉంటుంది. సరిహద్దు ప్రాంతాల్లో పొరుగు రాష్ట్రాల నుంచి మద్యం వస్తుంటుంది. తాగడానికి నీళ్లు దొరకని ఊళ్లొండొచ్చు గాని, మందు దొరకని గ్రామాలు లేవు. ప్రతి గ్రామంలో బారులు తెరుచుకున్న బెల్ట్ షాపుల్లో కావాల్సినంత మద్యం రాత్రి పగలు అనే తేడా లేకుండా అందుబాటులోకి రావడంతో వైన్స్ షాపులకు పోవాల్సిన పని లేకుండా పోయింది. కొన్ని గ్రామాల్లో అయితే ఫోన్ చేస్తే చాలు ఉన్న దగ్గరికి మందు సరఫరా చేస్తున్నారు. ప్రతి ఇంట్లో ఇంట్లో పంక్షన్ ఉందంటే చాలు మద్యం ఉండాల్సిందే. కుల, గ్రామ దేవతలకు పండుగల సందర్భంగా ఇంటింటా దావత్‌లు జరుగుతున్నాయి. పండుగలకు వేల రూపాయలను మద్యం కోసం ఖర్చు చేస్తున్నారు. పిల్లలకు పంచెలు, ఓణీలు కట్టించడం, పిల్లల బర్త్‌డేలు, హాఫ్ శారీ ఫంక్షన్లు, , ఇలా ఫంక్షన్ ఉందంటే దోస్తులు చుట్టాలకు దావత్ ఇస్తున్నారు. ఆర్థికంగా ఉన్నవారు రిసెప్షన్‌లలో సిట్టింగ్‌లు ఏర్పాటు చేస్తున్నారు. కొందరు సిల్వర్ జూబ్లీ, గోల్డెన్ జూబ్లీ, షష్టిపూర్తి పేరుతోను మద్యాన్ని పారిస్తున్నారు. బంధువుల్లో, స్నేహితుల్లో ఎవరైనా చనిపోతే అంత్యక్రియలకు హాజరైన సందర్భంలో చేదు విడవాలంటూ మద్యం సేవిస్తున్నారు. మరుసటి రోజు నుంచి చనిపోయిన కుటుంబ సభ్యులకు తాగించే కల్చర్ పెరిగిపోయింది. దశ, ద్వాదశ దిన కర్మల్లో మద్యం, మాంసం తప్పనిసరిగా నడుస్తుంది. ప్రతిదానికి తాగుడు కామన్ అయిపోవడంతో మద్యం అమ్మకాలు ఏడాదికేడాది పెరిగిపోతున్నాయి. ఏ కార్యక్రమమైనా మందు బాటిల్ వస్తుంది. తాగడానికి కావాల్సిన స్టఫ్, ఫుడ్ కూడా ఆర్డర్ ఇస్తే లొకేషన్‌కు చేరుకుంటుంది. దీంతో మద్యం అమ్మకాలు మూడు సీసాలు, ఆరు గ్లాసుల్లా నడుస్తుంది. చీకటి పడకముందే దోస్తులంతా కలిసి వెళ్లి కేక్ కట్ చేయిస్తున్నారు. పుట్టినరోజు కార్యక్రమాల్లో దోస్తులంతా కలిసి మందు పార్టీల్లో యువత హంగామా చేస్తున్నారు. రాత్రంతా తాగి తూగుతున్నారు. ఏది ఏమైనప్పటికీ ప్రస్తుత సమాజంలో సంతోషమైన బాధైనా ఏ కార్యక్రమమైనా మందు చిందులేయాల్సిన పరిస్థితి నడుస్తుంది.

# రక్తపోటు..అదుపులో పెట్టు..!

**-ప్రాణాంతక సమస్యలకు దారితీసే సైలెంట్ కిల్లర్**
**-అప్రమత్తతో ఆరోగ్యంగా జీవించవచ్చు**
**-సీనియర్ ఫిజిషియన్ డాక్టర్ శ్యామ్‌కుమార్ కొట్ని**









**ప్రజాపక్షం/ఖమ్మం వైద్యవిభాగంః** రక్తపోటు అనేది నిశ్శబ్ద వ్యాధి. ఎటువంటి లక్షణాలు లేకుండానే మానవ శరీరాన్ని ప్రభావితం చేస్తుంది. ఏటా బాధితుల సంఖ్య పెరగుతోంది. ప్రజల్లో అవగాహన పెంపొదించడం, విధిగా పరీక్షలు చేయించుకుంటూ నివారణ చర్యలు తీసుకోవటం తప్పనిసరి అని నిపుణులు సూచిస్తున్నారు. అందుకోసం ఏటా మే 17న ప్రపంచ రక్తపోటు దినోత్సవాన్ని నిర్వహిస్తుంటారు. రక్తపోటు అనేది ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మందిని ప్రభావితం చేస్తున్న ఒక తీవ్రమైన అనారోగ్యం. గుండె జబ్బులు, పక్షవాతం, మూత్రపిండాల వైఫల్యానికి రక్తపోటు ప్రధాన కారణంగా నిలుస్తుంది.

### రక్తపోటు, అధిక రక్తపోటు, దాని రకాలను అర్థ చేసుకోవడం..

మీ ధమనుల గోడలపై రక్తం కలిగించే ఒత్తిడిని రక్తపోటుగా వర్ణించవచ్చు. గుండె కొట్టుకున్న ప్రతిసారీ మీ రక్తం ధమనులలోకి వెళుతుంది. మీ గుండె రక్తాన్ని పంప్ చేస్తున్నప్పుడు, మీ రక్తపోటు గరిష్ట స్థాయికి చేరకుంటుంది. దీనిని సిస్టోలిక్ ప్రెషర్ అంటారు. శరీరమంతా సరైన రక్త ప్రసరణను కొనసాగించడానికి ఈ ఒత్తిడి అవసరం. గుండె కొట్టుకోవడాల మధ్య విశ్రాంతి తీసుకుంటున్నప్పుడు మీ రక్తపోటు తగ్గుతుంది. దీనిని డయాస్టోలిక్ ప్రెషర్ అంటారు. రక్తపోటును రెండు సంఖ్యల ద్వారా కొలుస్తారు, మరియు సిస్టోలిక్ సంఖ్య డయాస్టోలిక్ సంఖ్య కంటే ముందు లేదా పైన వస్తుంది. ఉదాహరణకు 120/80 అంటే సిస్టోలిక్ 120 మరియు డయాస్టోలిక్ 80 అని అర్థం.

### -అధిక రక్తపోటు అంటే ఏమిటి?

అధిక రక్తపోటు అని పిలువబడే హైపర్ టెన్షన్ అనేది , మీ రక్తనాళాల గోడలపై రక్త నెట్టే శక్తి చాలా ఎక్కువగా ఉన్నప్పుడు ఏర్పడే ఒక పరిస్థితి. ఈ పరిస్థితి సాధారణమే అయినప్పటికీ, చికిత్స చేయకపోతే తీవ్రంగా మారవచ్చు. అధిక రక్తపోటు రకాలు..ప్రాథమిక రక్తపోటు అత్యంత సాధారణ రకాల రక్తపోటులలో ఒకటిగా పరిగణించబడుతుంది. వయసు పెరిగేకొద్ది ఇది కాలక్రమేణా అభివృద్ధి చెందుతుంది. ద్వితీయ రక్తపోటు మరొక వైద్య పరిస్థితి వల్ల లేదా ఏదైనా మందుల వాడకం వల్ల వస్తుంది. మీరు కోలుకున్నప్పుడు లేదా ఆ మందులు తీసుకోవడం ఆపి వేసినప్పుడు ఇది మెరుగుపడుతుంది.

### -రక్తపోటు లక్షణాలు..

అధిక రక్తపోటు ఉన్న చాలా మంది రోగులలో ఎటువంటి లక్షణాలు కన్పించనప్పటికీ, అది కొన్ని ప్రధాన లక్షణాలకు దారితీయవచ్చు. మీకు అధిక రక్తపోటు ఉందో, లేదో తెలుసుకోవడానికి, మీ రక్తపోటును క్రమం తప్పకుండా పర్యవేక్షించుకోవడమే ఉత్తమ మార్గం. చాలా అధిక రక్తపోటు(180/120) ఉన్న వ్యక్తులు తీవ్రమైన తలనొప్పి, ఛాతీనొప్పి, శ్వాసతీసుకోవడంలో ఇబ్బంది, ముక్కు నుండి రక్తస్రావం, ఆందోళన, వికారం, తలతిరగడం, వాంతులు లక్షణాలు కన్పిస్తాయి.

### క్రమబద్ధమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలి

**-శ్యామ్‌కుమార్ కొట్ని, జనరల్ మెడిసిన్, మ్యాక్స్‌కేర్ హాస్పటల్**



గతంలో 50 ఏళ్ల పైబడిన వారు మాత్రమే రక్తపోటు సమస్యను ఎదుర్కొనేవారు. ప్రస్తుత కా లంలో యుక్తవయస్సు నుంచే బాధితులుగా మా రుతున్నారు. వంశపారంపర్యం, శారీరక శ్రమ తగ్గటం, ఉరుకుల పరుగుల జీవితం, ఆహార అలవాట్లు, అధికంగా ఉప్పు తీసుకోవటం, కొవ్వు పదార్థాలు భుజించటం, ఎక్కువ సమయం కూర్చునే జీవనశైలి, పోటీ ప్రపంచంలో పని ఒత్తిడి, ధూమపానం, మద్యపానం కారణంగా రక్తనాళాలు సంకుచించిపోవటం, నిరంతరం మానసిక పీడన, నిద్రలేమి, వయస్సు వంటి అనేక అంశాలు రక్తపోటుకు కారణమవుతున్నాయి. నివారణ కోసం క్రమబద్ధమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలి. యోగా, ధ్యానం, వ్యాయామం, ప్రతి దినం 30 నిమిషాలు బ్రిస్క్ వాకింగ్ చేయాలి. బరువుకు తగిన స్థాయిలో రోజు నీరు తీసుకోవాలి. శరీరం బరువును నియంత్రనలో ఉంచుకోవాలి. కూ రగాయలు, పండ్లు, పప్పులు, ధాన్యాలు ఎక్కువగా తీసుకోవాలి. ఆరోగ్యకరమైన జీవనశైలి, మందుల మధ్య మంచి సమతుల్యతను పాటించడం ద్వారా అధిక రక్తపోటును చికిత్స అందించవచ్చు. ప్రతి యేడాది ఒక్కసారైనా రక్తపరీక్షలు చేయించుకోని వైద్యులను సంప్రదించాలి.

# ఎప్‌సెట్ ఫలితాల్లో బ్రిలియంట్ విద్యార్థుల విజయకేతనం













**ప్రజాపక్షం/బూర్గంపాడు:**తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాల్లో స్థానిక బ్రిలియంట్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు మరోసారి ప్రతిభ చాటుతూ విజయకేతనం ఎగురవేశారు. గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించి సారపాక విద్యా ప్రతిష్టను రాష్ట్ర స్థాయిలో నిలబెట్టారు. ఇంజనీరింగ్ విభాగంలో పి జయంత్‌రెడ్డి రాష్ట్ర స్థాయిలో 1498వ ర్యాంకు సాధించి కళాశాలకు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చాడు. అలాగే పి చంద్రశేఖర్ 22110వ ర్యాంకు, బిఏవిఎస్ మణికంఠ 24278 ర్యాంకు, ఎన్‌విఎస్ గణేష్ 27854వ ర్యాంకులు సాధించి ప్రతిభ కనబరిచారు. అగ్రికల్చర్ విభాగంలో వై వినీత 18534వ ర్యాంకు, జి తణ్మయి శ్రీ 25205వ ర్యాంకు, పి నాగజ్యోతి 26693వ ర్యాంకులతో ముందుంజలో నిలిచి కళాశాల ఖ్యాతిని

**-రాష్ట్ర స్థాయిలో సారపాకకు మరోసారి కీర్తి ప్రతిష్టలు**

మరింత పెంచారు. ఈసందర్భంగా బ్రిలియంట్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ బిఎన్‌ఆర్ మాట్లాడుతూ గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతాల విద్యార్థులు క్రమశిక్షణతో శిక్షణ పొందుతూ 99శాతం ఉత్తీర్ణత సాధించడం గర్వకారణమన్నారు. విద్యార్థుల విజయంతో తల్లిదండ్రుల సహకారం, అధ్యాపకుల కృషి కీలకమని పేర్కొన్నారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను డాక్టర్ బిఎన్‌ఆర్ మెమొంటోలు అందజేసి ఘనంగా అభినందించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. ఈకార్యక్రమంలో బ్రిలియంట్ విద్యాసంస్థల అధ్యాపక బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని విజయోత్సాహాన్ని పంచుకున్నారు.

## విద్యార్థినికి రూ.10వేలు అందజేత




**ప్రజాపక్షం/ఏన్కూరు:**ఏన్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న ఎం శైలజ అనే విద్యార్థి సెకండ్ ఇయర్ ఎంపీసీలో 1000 మార్కులకు గాను 980 మార్కులు సాధించింది. ఈసందర్భంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఖమ్మం చైతన్య జైని శైలజను శాలువాతో సన్మానించి, మెమొంటోతో పాటు ప్రోత్సాహ బహుమతి 10వేల రూపాయల నగదులను అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కళాశాల విద్యార్థులు శైలజను ఆదర్శంగా తీసుకొని మంచిగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో డిఐఈఓ రవి బాబు, కళాశాల ప్రిన్సిపల్ సింహాచలం, జూనియర్ లెక్చరర్లు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మంచి ఫలితాలు సాధించాలి



**ప్రజాపక్షం/ఏన్కూరు:** విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గుగులోత్ లచ్చిరాం నాయక్ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం మండల విద్యాశాఖ అధికారి నాగిరెడ్డి ఆధ్వర్యంలో మండల స్థాయి విజయోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఛైర్మన్ లచ్చిరామ్ నాయక్ హాజరై మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో పాఠశాల వారీగా మొదటి స్థానం పొందిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్న వయసు నుండి చదువుతోపాటు ఆటలు, పాటల్లో రాణించి ఉన్న శిఖరాలను అధిరోహించాలని ఆయన కోరారు. పదవ తరగతి పరీక్షల్లో పాఠశాలలో పాఠశాల వారీగా మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులకు ఛైర్మన్ లచ్చిరాం, మాజీ ఎంపీటీసీ మేడ ధర్నారావుల చేతి మీదుగా బహుమతులతో పాటు 1000 రూపాయల ప్రోత్సాహ బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో గురుకుల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రాజు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వాసవి దేవి, లక్ష్మ, ఉపాధ్యాయులు సాగి సుజాత, పొట్ట రామారావు, రాఘవరావు, కిరణ్, సీతర్లీలు భూక్య లచ్చి, రామకృష్ణ, ప్రసాద్, శివాజీ, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం



**ప్రజాపక్షం/కారేపల్లి:** మండల పరిధిలోని మాదారం గ్రామానికి చెందిన బత్తుల భాగ్య లక్ష్మి ఇటీవల లింగాల క్రాస్ రోడ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో దురదృష్టవశాత్తు మరణించిన విషయం తెలిసిందే. ఆమె మృతితో కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. భాగ్యలక్ష్మీకి వరుణ్, కీర్తన అనే ఇద్దరు చిన్నారులు ఉన్నారు. ఈ నేపథ్యంలో మానవత్వాన్ని చాటుతూ 2002 పదో తరగతి బ్యాచ్ స్నేహితులు అందరూ కలిసి భాగ్యలక్ష్మి కుటుంబానికి తమ వంతు సహాయంగా రూ 16వేలను ఆర్థిక సహాయం అందజేశారు. అంతేకాకుండా పిల్లలు పదో తగరతి పూర్తి చేసే వరకు వారికి అవసరమైన పుస్తకాల ఖర్చులను తామే భరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సహాయం పట్ల గ్రామస్తులు, కుటుంబ సభ్యులు 2002 బ్యాచ్ స్నేహితులకు కృతజ్ఞతలు తెలిపారు. కష్టకాలంలో తోడుగా నిలిచిన వారి సేవాభావాన్ని పలువురు అభినందించారు.

## సందడిగా మారిన పెద్దమ్మతల్లి దేవాలయం



**ప్రజాపక్షం/పాల్వంచ :** మండల పరిధి కేశవాపురం, జగన్నాధపురం గ్రామాల మధ్యన కొలువై ఉన్న ( శ్రీకనకదుర్గ ) పెద్దమ్మతల్లి దేవాలయం ఆదివారం అధిక సంఖ్యలో వచ్చిన భక్తులతో సందడిగా మారింది. భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఒడి బియ్యం, చీరలు, కనుములు తదితర మొక్కులు చెల్లించుకొన్నారు. అదే విధంగా దేవాలయ ఆవరణంలోని శ్రీ అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయంలో స్వామి వారికి అభిషేకములునిర్వహించారు. క్యూలైన్‌లో భక్తుల సౌకర్యం కోసం ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను చేశారు.

## మంతెన సుభద్రకు పరామర్శ



**ప్రజాపక్షం/మణుగూరుః** సాంబాయిగూడెం గ్రామస్తులు సుపరిచితులు సీనియర్ నాయకులు మంతెన సూర్యనారాయణ రాజు సతీమణి మంతెన సుభద్ర ఇటీవల కాలంలో ఆరోగ్య పరిస్థితి బాగాలేదని, కూనవరం గ్రామంలో తన కొడుకు దగ్గర ఉంటున్నారని తెలుసుకొని ఆదివారం వారి కొడుకు దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న వారిని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి, మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ లు కలిసి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని, విశ్రాంతి తీసుకోవాలని వారు సూచించారు.

# సింగరేణి యాజమాన్యం వాస్తవ లాభాలను ప్రకటించాలి




**- జెన్కో నుండి రావాల్సిన రూ.53 వేల కోట్ల బకాయిలు చెల్లించాలి**
**- మిర్యాల రంగయ్య**

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** గడిచిన ఆర్థిక సంస్థలో సింగరేణి సంస్థ ఆర్జించిన వాస్తవ లాభాలను సింగరేణి యాజమాన్యం వెంటనే ప్రకటించాలని సింగరేణి గుర్తింపు సంఘం (ఏఐటియూసి) అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య డిమాండ్ చేశారు. ఆదివారం కొత్తగూడెం శేషగిరి భవన్‌లో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ఇటవీల డైరెక్టర్ పా తో జరిగిన చర్చల్లో తాను పాల్గొన్నట్లు తెలిపారు. గనుల్లో ఉత్పత్తి టార్గెట్ కోసం కార్మికులపై ఒత్తిడి తెచ్చే జీఓల జారీని విరమించుకోవాలని, కనీస సౌకర్యాలు, నూతన యంత్రాలు లేకుండా ఉత్పత్తి టార్గెట్ పెంచడం సరైంది కాదన్నారు. గడిచిన ఆర్థిక సం. లాభాల వాటాను ప్రకటించకుండా యాజమాన్యం కార్మిక లోకాన్ని మభ్య పెడుతోందని మండిపడ్డారు. పాతపద్ధతిలోనే మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలని, ఓబిలను సింగరేణి తీసుకుని సంస్థ మనుగడను కాపాడాలని డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాల్లో సింగరేణి ప్రాజెక్టులపై శ్వేతపత్రం విడుదల చేయాలని యాజమాన్యాన్ని కోరారు. అధికార పార్టీ అనుబంధ కార్మిక సంఘం ఐఎన్‌టియూసి తప్పుడు ప్రచారాలతో కార్మికులను మభ్యపట్టే పనిలో ఉందని అన్నారు. కేంద్రం నూతన లేబర్ కోడ్ లను సింగరేణిలో తాము ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. కాంట్రాక్ట్ కార్మికులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, వారి సమస్యలు పరిష్కరించాలన్నారు. మల్టీ డిపార్ట్మెంట్ మీటింగ్‌లో పని గంటలకు పెంపు చేసి కార్మికుల మీద పనిభారం మోపడం సరైంది కాదని, మ్యాన్ పవర్ పెంచి, నూతన యంత్రాలు సమకూర్చాలని చెప్పారు. ఐఎన్‌టియూసి నాయకులు కాంగ్రెస్ మంత్రుల వద్ద ఫొటోలకు ఫోజులిస్తూ కార్మికులను తప్పుతోవపట్టించే ప్రయత్నం చేస్తున్నారని, అధికార పార్టీలో ఉన్న ఐఎన్‌టియూసి వారు జెన్కో సంస్థ ద్వారా సింగరేణికి రావాల్సిన రూ.53వేల కోట్ల బకాయిలను చేతనైతే వసూళ్లు చేసి ఇవ్వాలని మిర్యాల సవాల్ విసిరారు. కార్మిక సమస్యల పరిష్కారం కోసం గుర్తింపు సంఘం, ఏఐటియూసి నిరంతరం పనిచేస్తుందని, దీనిని కార్మికులు గమనిస్తూనే ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కేంద్రకార్యదర్శి వంగ వెంకట్, ప్రచార కార్యదర్శి వీరస్వామి, బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి, వైస్ ప్రెసిడెంట్ క్రిష్టఫర్, పిట్ కార్యదర్శులు మధుకృష్ణ, కమల్, సీనియర్ నాయకులు లక్ష్మి నారాయణ, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈఏపి సెట్‌లో శ్రీ నలంద విద్యార్థికి 340వ ర్యాంకు



**- అభినందించిన ఎంవి చౌదరి**

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** టిజి ఈఏపి సెట్‌లో శ్రీ నలంద విద్యా సంస్థల విద్యార్థి యల్లండి కౌశిక్ చరణ్ రాష్ట్రాస్థాయిలో 340వ ర్యాంకు కైవసం చేసుకున్నాడు. ఈ మేరకు కళాశాల ప్రాంగణంలో శనివారం అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈఏపి సెట్‌లో రాష్ట్రస్థాయి ర్యాంకు కైవసం చేసుకున్న యల్లండి కౌశిక్ చరణ్‌కు సంస్థ చైర్మన్ ఎంవి చౌదరి, సిఇఓ ఎం చైతన్య కృష్ణతో కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి అభినందించారు. అనంతరం ఎంవి చౌదరి మాట్లాడుతూ విద్యా ప్రమాణాల్లో నలంద జూనియర్ కాలేజీ కొత్త రికార్డులను సృష్టిస్తోందన్నారు. ఇటీవల విడుదలైన ఇంటర్ ప్రథమ సం.ఫలితాల్లో సైతం పరిమి చరణ్ ఎంపిసిలో 470 మార్కులకు గానూ 469, సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నాడని చెప్పారు. కొత్తగూడెం ప్రాంతాన్ని విద్యా ప్రమాణాలకు నెలవుగా మార్చాలనే ఉద్దేశ్యంతో 34 సం.లుగా విద్యా అనుభవం ఉన్న శ్రీ నలంద విద్యా సంస్థల్లో అత్యుత్తమ విద్యాబోధనను అందిస్తున్నట్లు తెలిపారు. అకుంటిత దీక్షతో అధ్యాపక బృందం చేస్తున్న కృషి, క్రమ శిక్షణతో విద్యార్థి లోకం సాధిస్తున్న ప్రగతికి నిదర్శనం అన్నారు. రానున్న సం.లో జాతీయస్థాయి విద్యా సంస్థల్లో ప్రవేశం పొందేందుకు జేఇఇ,నీట్ వంటి ప్రవేశ పరీక్షల్లో సత్తా చాటేలా ఈ ఏడాది నుండి ప్రత్యేక కాంపిటేటివ్ ఓరియంటేషన్ అకాడమీని కూడా ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ అకాడమీ ద్వారా సుదీర్ఘ అనుభవం ఉన్న అధ్యాపక బృందంచే విద్యాబోధన అందించి శ్రీ నలంద విద్యార్థులు జాతీయ స్థాయిలో మెరిసేలా ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలిపారు. ఏజెన్సీ ప్రాంతమైన కొత్తగూడెం విద్యా సుగంధాలు వెల్లివిరిసేలా ఏర్పాటు కానున్న అకాడమి విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతుందని చౌదరి ఆశాభావం వ్యక్తం చేశారు.

# లాల్‌సింగ్ తండాలో షాడో సర్పంచ్ దౌర్జన్యాలు..?



**-సర్పంచ్ భర్త కోటేశ్వరరావుపై బెదిరింపులు, అక్రమ వసూళ్ల ఆరోపణలు**
**-పోలీసులకు ఫిర్యాదు, సీపీఐ ఖండన**

**ప్రజాపక్షం/కూసుమంచి:** కూసుమంచి మండలంలోని లాల్‌సింగ్ తండా గ్రామంలో సర్పంచ్ భూక్య సావిత్రి భర్త భూక్య కోటేశ్వరరావు గ్రామ ప్రజలపై బెదిరింపులు, దాడులు, అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నాడంటూ తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తనకు ఓ క్యాంపు కార్యాలయం అండదండలు ఉన్నాయని, "నన్నేవరూ ఏమి చేయలేరు" అంటూ గ్రామ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈనేపథ్యంలో ఆదివారం కూసుమంచి పోలీస్ స్టేషన్‌లో అదే గ్రామానికి చెందిన భూక్య నాగేశ్వరరావు కోటేశ్వరరావుపై ఫిర్యాదు చేశారు. గ్రామ ప్రజల కథనం ప్రకారం గ్రామ సర్పంచ్‌గా సావిత్రి ఏకగ్రీవంగా ఎన్నిక కావడానికి భారీగా డబ్బులు ఖర్చు చేశామని చెబుతూ "ఈ గ్రామం అంతా నాదే..నేను చెప్పిందే జరగాలి" అనే ధోరణితో కోటేశ్వరరావు షాడో సర్పంచ్‌లా వ్యవహరిస్తున్నాడని ఆరోపిస్తున్నారు. గ్రామంలో జరిగే ప్రతి పని తన అనుమతితోనే జరగాలని ఒత్తిడి తెస్తూ, శుభ కార్యాలు, అశుభకార్యాల్లో ప్రత్యేక విందులు పెట్టాలని డిమాండ్ చేస్తాడని, లేనిపక్షంలో గొడవలకు దిగుతాడని ప్రజలు వాపోతున్నారు. అంతే కాకుండా ట్రాక్టర్లు రోడ్లపై తిరగాలంటే తన అనుమతి తీసుకోవాలని, డబ్బులు చెల్లించాలని, లేదంటే వాహనాలు సీజ్ చేయిస్తానంటూ బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వం నుంచి వచ్చే పథకాల లబ్ది పొందాలంటే డబ్బులు, మద్యం, మాంసం ఇవ్వాలని పేద ప్రజలపై ఒత్తిడి తెస్తున్నాడని గ్రామస్తులు పేర్కొంటున్నారు. గ్రామ పంచాయితీ సిబ్బందిపై కూడా కోటేశ్వరరావు తీవ్ర ఒత్తిడి తెస్తున్నాడని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గుమస్తాలను బూతులు తిడుతూ నేనే సర్పంచ్ అంటూ బెదిరిస్తున్నాడని, గ్రామ కార్యదర్శిని కూడా తన చెప్పినట్టే తీర్మానాలు రాయాలని ఒత్తిడి చేస్తున్నాడని తెలుస్తోంది. వార్డు సభ్యుల అభిప్రాయాలను పట్టించుకోకుండా "పైస్థాయి అండ ఉంది" అంటూ హెచ్చరిస్తున్నాడని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. తీర్మానాలు లేకుండానే గ్రామ పంచాయితీ నిధులను డ్రా చేసి దుర్వినియోగం చేస్తున్నాడని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంపై జిల్లా అధికారులు, పోలీసులు వెంటనే స్పందించి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**సీపీఐ ఖండన...**

లాల్‌సింగ్ తండాలో జరుగుతున్న ఈ ఘటనలను సీపీఐ కూసుమంచి మండల కార్యదర్శి భూక్య నరసింహ తీవ్రంగా ఖండించారు. ప్రజలపై జులుం చేస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న కోటేశ్వరరావుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారులను సైతం బెదిరించే స్థాయికి చేరుకున్న ఈ వ్యవహారాన్ని పోలీసులు సీరియస్‌గా తీసుకుని గ్రామ ప్రజలకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# రోడ్డు పనులు నిలుపుదల చేయాలని నిరసన



**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలం పూసలపాడు గ్రామంలో రైతుల పంట పొలాల్లో నూతనంగా చేపట్టిన రోడ్డు నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని స్థానిక రైతుల నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ స్నా నాల లక్ష్మి పురం గ్రామం నుండి పూసలపాడు గ్రామం వరకు నూతనంగా నిర్మాణం చేపడుతున్న బిటి రహదారిని నిలుపుదల చేయాలని రైతులు డిమాండ్ చేశారు. రైతులు సొంతంగా నిర్మాణం చేసుకున్న రోడ్డును 50 అడుగులు వెడల్పు రహదారిగా మార్చడాన్ని నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. రహదారి ప్రాంతంలో నిరుపేద రైతులే ఎక్కువగా ఉన్నారని 50 అడుగుల రహదారి వలన పేదల భూములు సర్వస్వం కోల్పోయే ప్రమాదం ఉందని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. రోడ్డు నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# నాలుగు స్టేజీల్లో డీలక్స్ బస్సులు హాల్ట్



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం, భద్రాచలం మార్గంలో నడుపుతున్న డీలక్స్ బస్సులను నాలుగు స్టేజీల్లో మాత్రమే ఆపనున్నట్లు టిజిఎస్ ఆర్టిసి ఖమ్మం రీజినల్ మేనేజర్ ఎ. సరిరామ్ ఆదివారం తెలిపారు. ప్రయాణికుల విజ్ఞప్తి మేరకు ఈనెల 18 నుండి ఖమ్మం భద్రాచలం మార్గంలో నడుపుతున్న ఏడు డీలక్స్ బస్సులను నాలుగు స్టేజీలు వైరా, ఏన్కూరు, కొత్తగూడెం, పాల్వంచ స్టేజీల వద్ద మాత్రమే బస్సులను ఆపేవిధంగా ఆదేశాలు ఇచ్చినట్లు ఆర్ఎం తెలిపారు. ప్రయాణికులు తమ గమ్య స్థానాన్ని మరింత చేరుకునేవిధంగా ఈ నిర్ణయం తీసుకున్నామని ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఖమ్మం నుండి భద్రాచలంకు డీలక్స్ బస్సులు ఉదయం 5 గంటలకు, 6 గంటలకు, 7 గంటలు, 8 గంటలు, 8.30గంటలు, 9.30 గంటలు, 10.30 గంటలు, మధ్యాహ్నం 12 గంటలు, మధ్యాహ్నం 1గంటకు, రెండు గంటలకు, మూడు గంటలకు, 3.30 గంటలకు, సాయంత్రం 4.30, 5.30 గంటలకు బస్సులు ఉంటాయని తెలిపారు. అదేవిధంగా భద్రాచలం నుంచి ఖమ్మంకు ఉదయం ఐదు గంటలు, ఆరు, ఏడు, 8.30, 9.30, 10.30, 11.30, మధ్యాహ్నం 12 గంటలు, 1 గంటకు, రెండు గంటలు, 3.30, సాయంత్రం 4.30, 5.30, 6.30 గంటలకు డీలక్స్ బస్సులు ఉంటాయని ఇట్టి అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్ఎం తెలిపారు.

# ఉచిత నైపుణ్య శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**-మే 21 లోగా అర్హత గల నిరుద్యోగ గిరిజన యువత దరఖాస్తులు సమర్పించాలి**

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ భద్రాచలం ఆధ్వర్యంలో రెండు నుంచి నాలుగు నెలల పాటు వివిధ కోర్సులలో ఉచిత నైపుణ్య శిక్షణ అందించనున్నట్లు ఇట్టి అవకాశాన్ని ఖమ్మం జిల్లా పరిధిలో గల నిరుద్యోగ గిరిజన యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎన్. విజయలక్ష్మి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. టైలరింగ్, జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్, బ్యూటీ థెరపిస్ట్, సిఆర్ఎం డోమెస్టిక్, నాన్ వాయిస్, బ్రైడల్, ఫ్యాషన్ అండ్ మెకప్ ఆర్టిస్ట్ కోర్సులను భద్రాచలంలోని గిరిజన భవన్ పక్కన ఉన్న యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. టైలరింగ్ కోర్సుకు తొమ్మిదవ తరగతి ఆ పైన అర్హత, జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్ కొరకు ఇంటర్మీడియట్, మిగిలిన కోర్సులకు ఎస్ఎస్‌సి అర్హత ఉండాలని తెలిపారు. బెస్ట్ సర్వీస్, అసోసియేట్, గోట్, షిప్, ఫార్మర్, వేర్‌హౌజ్ అసోసియేట్, మైక్రో ఇరిగేషన్, టెక్నీషియన్ కోర్సులను ఇల్లందు సుదిమళ్ల యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. గోట్, షిప్, ఫార్మర్ కొరకు ఎనిమిదవ తరగతి అపై అర్హత, మిగిలిన కోర్సులకు ఎస్ఎస్‌సి అర్హత ఉండాలన్నారు. శిక్షణ సమయంలో ఉచిత భోజనం, వసతి, యూనిఫాం, స్టడీ మెటీరియల్, శిక్షణ అనంతరం సర్టిఫికెట్ అందించడం జరుగుతుందన్నారు. అర్హత గల 18 నుంచి 35 ఏళ్ల వయస్సు గల గిరిజన యువతీ, యువకులు ఆధార్, కులం, పాస్‌ఫోటో, స్టడీ పత్రాలతో మే 21 లోగా కలెక్టరేట్‌లోని గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో సమర్పించాలని డిడి తెలిపారు.

# జాబ్‌కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి 100 రోజులు పని

**-ఈకెవైసి నమోదు చేసుకున్న వారికి అవకాశం**

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** జాబ్‌కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి 100 రోజులు పని దినాలు కల్పించే అవకాశం ఉందని జాబ్‌కార్డు కలిగి ఈకెవైసి ప్రక్రియ చేసుకున్న వారికి పనులు కల్పిస్తున్నట్లు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కె. శ్రీరామ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు, కూలీలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ప్రస్తుతం 63వేల మంది కూలీలు పనులకు హాజరవుతున్నారని, మే 16న పెండింగ్‌లో ఉన్న కూలీల వేతనాలు రూ.16.76 కోట్లు విడుదలైనట్లు తెలిపారు. మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో భాగంగా రైతులకు ఆర్థిక సాయం అందిస్తూ ఉద్యానవన పంటల సాగు క్రింద మామిడి, జామ, డ్రాగన్ ఫ్రూట్, వెదురు, జిడి మామిడి, మునగ, కొబ్బరి, సీతాఫలం వంటి తోటల పెంపకాన్ని ప్రోత్సహించి రైతులకు శాశ్వత ఆదాయ ం కల్పించడం జరుగుతుందన్నారు. ఐదు ఎకరాల లోపు భూమి ఉన్న ఎస్సి, ఎస్టి, చిన్న సన్నకారు రైతులు అర్హులని, జాబ్‌కార్డు కలిగిన ప్రతి రైతు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండల కార్యాలయంలోని ప్రోగ్రాం అధికారి, అదనపు ప్రోగ్రాం అధికారిని సంప్రదించాలని డిఆర్‌డివో శ్రీరామ్ తెలిపారు.